www.suryaa.com cinema@suryaa.com

సినిమా ప్రత్యేక అనుబంధం


# సూర్య చిత్ర


ENTERTAINMENT UNLIMITED


శుక్రవారం 20 అక్టోబర్ 2023



# రాజకీయ చిత్రాలు




## లోపల పేజీల్లో...





బిగ్‌బాస్ షో ... 4వ పేజీలో






ఓటీటీ,థియేటర్ రిలీజ్‌లు
... 5వ పేజీలో



గోపిచంద్ న్యూ మూవీ
... 8వ పేజీలో



సూర్య చిత్ర కథానాయిక
... 7వ పేజీలో



బాలీవుడ్
... 9వ పేజీలో

# రాజకీయ చిత్రాలు

## ఎన్నికల వేళ వెండితెరపై పొలి(ట్రిక్స్) కలిసి వస్తుందా.. తెలుగు రాష్ట్రాల్లో స్పెషల్ మూవీస్

**ఎన్నికల ప్రచారం మారింది. సోషల్ మీడియా అదునుగా విమర్శలు పెరుగుతున్నాయి. మొన్నటి వరకు పాటలతో తమ గెలవునకు ఒక ఆయుధంగా వాడుకున్న రాజకీయ నేతలు, పార్టీలు ఇప్పుడు వెండితెరపై సినిమాలను తెరకెక్కిస్తున్నాయి. మొన్నటిదాకా ఏపీకి పరిమితమైన పొలిటికల్మూవీస్ఇప్పుడు తెలంగాణకూ అంటుకున్నాయి. కొంతమంది సొంత కథలతో ఈ సినిమాలను రూపొందిస్తుంటే.. మరికొందరు మాత్రం తమ కథలనే దర్శకులకు ఇస్తున్నారు. రాజకీయంలో జరిగిన రహస్య విషయాలను సినిమాల్లో పెడుతున్నారు. ఇక, ఫ్యాక్షన్ సినిమాల ప్రముఖుడు నందమూరి బాలకృష్ణ ఇటీవల నటించే ప్రతి సినిమాలో రాజకీయ పంచ్ డైలాగులు సర్వసాధారణంగా మారాయి. చివరకు ఇటీవల భగవంత్కేసరి సినిమా ప్రెస్మీట్లో కూడా ఏపీ మంత్రిని పరోక్షంగా హెచ్చరించారు. విగ్గు, జుట్టు, గడ్డం అంటూ మాట్లాడుకొచ్చారు.**

### క్లాప్.. స్టార్ట్

తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికలు సమీపిస్తుండడంతో పొలిటికల్ సెటైర్స్ చిత్రాలు తెరపైకి వస్తున్నాయి. రామ్ గోపాల్ వర్మ వ్యూహం చిత్రం శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటోంది. అతి త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఏపీ సీఎం జగన్ బయోపిక్గా వస్తున్న ఈ చిత్రంలో వైఎస్ మరణం తరువాత ఆయన ఎదుర్కొన్న పరిస్థితులు, సీబీఐ కేసులు, జైలుజీవితం, వైసీపీ ఆవిర్భావం గురించి ఫస్ట్ పార్ట్ చూపించనున్నారని సమాచారం. 2014 తరువాత ఎదురైన పరిణామాలు, చంద్రబాబు సర్కారులో జగన్ ఎదుర్కొన్న ఇబ్బందులు, మహా


**ఏపీలో రాజకీయ సినిమాలు వరుసగా వస్తుంటే.. ఇప్పుడు తెలంగాణలోనూ అదే మొదలైంది. తెలంగాణపై ఫోకస్ పెంచిన బీజేపీ.. కేసీఆర్ పాలనను చూపిస్తూనే రజాకార్ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా బీజేపీ నేత నారాయణరెడ్డి నేతృాఎత్వంలో రూవుదిద్దుకున్నది. దీంతో ఇది కేసీఆర్కు వ్యతిరేకంగా ఉంటుందనేది స్పష్టత వస్తున్నది. రజాకార్ సినిమాపై ఇటు ప్రభుత్వం కూడా కొంత నజర్ పెట్టింది. మరోవైపు ఉద్యమ సింహం అంటూ సీఎం కేసీఆర్పైనా సినిమాలు వస్తున్నాయి. గతంలో ఇదే పేరుతో ఓ సినిమాను మార్కెట్లోకి వదిలారు. ఇప్పుడు ఎన్నికల సమయంలో కూడా అతి త్వరలోనే ఓ సినిమా రానున్నట్లు సమాచారం.**

ప్రస్థానం పేరిట చేపట్టిన పాదయాత్ర, 2019లో గెలువు, ఈ నాలుగేళ్లలో ఎదుర్కొన్న పరిస్థితులను సెకెండ్ పార్టులో చూపించనున్నారని తెలిసింది. ఎన్నికల ముంగిట రెండో పార్టును రిలీజ్ చేసేందుకు నిర్ణయించినట్లు తెలుస్తున్నది. ఇటీవల వ్యూహం సినిమాకు సంబంధించి ట్రైలర్ను విడుదల చేసిన ఆర్జీవీ అంచనాలను పెంచారు. ఇది పూర్తిగా జగన్ కు అనుకూలంగా తీస్తున్న పక్కా పొలిటికల్ స్కెచ్ చిత్రాలు అని స్పష్టమవుతున్నది.

ఇదే సందర్భంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి బయోపిక్ యాత్ర సినిమాను తీసిన మహీ రాఘవన్ ఈసారి జగన్ బయోపిక్ పై ఫోకస్ పెంచారు. గత ఎన్నికల ముందు యాత్రతో మెగాఫోన్ అందుకున్న రాఘవన్ ఇప్పుడు యాత్ర 2 రెడీ చేస్తున్నారు. ఈ చిత్రాన్ని మహీ వీ రాఘవన్ సిక్వెల్ గా తీస్తున్నారు. సాధారణంగా సిక్వెల్ అంటే ఒకే మనిషి గురించి రెండు పార్టులుగా చూపించడం. యాత్రలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర, యాత్ర 2లో జగన్ పాదయాత్రను వైవిధ్యంగా చూపించనున్నారు. మధ్యలో పొలిటికల్ బ్యాక్ డ్రాప్ను చూపి పొలిటిక్ డ్రామాను పండించనున్నారు. యాత్ర మాదిరిగానే కొన్నిఅంశాలను ప్రత్యేకంగా చూపించనున్నారు. యాత్ర 2కు సంబంధించి పోస్టర్తో పాటు డైలాగును కూడా విడుదల చేశారు. నేనెవరో ఈ ప్రపంచానికి ఇంకా తెలియకపోవచ్చు. కానీ ఒక్కటి గుర్తు పెట్టుకోండి.. నేను వైఎస్ రాజశేఖర రెడ్డి కొడుకుని అనే డైలాగును చిత్రానికి సంబంధించి విడుదల చేసిన పోస్టర్లలో వాడారు. 2024 ఫిబ్రవరి నాటికి సినిమా విడుదల కానున్నదని ప్రకటించారు. ఈ ఏడాది ఎన్నికల సమయానికి, గత ఎన్నికలకు ముందు జగన్ పాదయాత్ర రూపంలో పడిన కష్టం, చేసిన త్యాగం మొత్తం ప్రజలకు మరొక్కసారి గుర్తుచేసేలా సినిమా రూపొందుతుందని భావిస్తున్నారు. ఎన్నికల ముంగిట వరుసగా వచ్చే ఈ సినిమాలు వైసీపీకి ప్లస్ పాయింట్గా నిలుస్తాయని పార్టీ వర్గాలు భారీ అంచనాలు పెట్టుకున్నాయి.











### ఆర్జీవీ ఎఫెక్ట్స


ముందు నుంచీ వైసీపీ నేతలకు అండగా నిలబడుతున్న దర్శకుడు రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో వస్తున్న వ్యూహం చిత్రం కూడా తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో కొంత మేరకు అంచనాలు పెంచుతున్నది. పూర్తిగా చంద్రబాబును విలన్గా చిత్రీకరించేందుకు వెనుకాడని వైనాన్ని ట్రయలర్ లో చూపారు. గతంలో కూడా ఆయన చంద్రబాబును విలన్గా, పవన్ కళ్యాణ్, కేఏ పాల్ వంటి నేతలను జోకర్లుగా చూపిస్తూ తీసిన సినిమాలు పావులారిటీ సంపాదించాయి. అంతకు ముందు ఎన్నికల తర్వాత తీసిని బుల్లితెర చిత్రం కూడా ఆర్జీవీ కోణాలను చూపించాయి.

### ఫ్యాన్.. స్విచ్ఛ్

నట సింహం నందమూరి బాలకృష్ణ రాజకీయ నేపథ్యంలో సినిమాలు చేయకున్నా.. ఆయన చేసే సినిమాల్లో మాత్రం రాజకీయం కనిపిస్తున్నది. ఏపీలోని అధికార పార్టీని టార్గెట్ చేసినట్లుగా తేలిపోతున్నది. ఇటీవల లెజెండ్, సింహ, అఖండ సినిమాల్లో ఏపీ సీఎం జగన్, ఇతర మంత్రులను టార్గెట్ చేశారు. అవి తెలుగుదేశం నేతలకు సంబురం తెచ్చి పెట్టాయి. అయితే, రానున్న ఎన్నికలకు ముందు ఆయన ఏపీ రాజకీయాల మీదే సినిమా చేయనున్నట్లు ఇప్పటికే సినీ పరిశ్రమలో ప్రచారం. ఏపీ ఎన్నికలకు ముందు0 పొలిటికల్ డ్రామాగా తెరకెక్కనున్న ఆ సినిమాకు స్క్రిప్ట్, డైరెక్టర్ కూడా ఒకే అయినట్లు టాక్. బాలకృాఎష్ణతో లేటెస్ట్ 'అఖండ', అంతకు ముందు 'సింహ', 'లెజెండ్' వంటి బ్లాక్ బస్టర్ సినిమాలు తీసిన ఊర మాస్ చిత్రాల దర్శకుడు బోయపాటి శ్రీను ఈ రాజకీయ చిత్రానికి దర్శకత్వం వహించనున్నారని తెలి సింది. బాలయ్య, బోయపాటిది హిట్ కాంబినేషన్. అందులోనూ వీళ్ళిద్దరూ చేసిన సినిమాల్లో పొలి టికల్ పంచ్ డైలాగులు సమాజంలో సమస్య లను సూటిగా ఎత్తి చూపాయి.

2వ పేజీలో తరువాయి

## మొదటి పేజీ తరువాయి




వచ్చే ఏడాది వేసవి తర్వాత సినిమాను ప్రారంభించాలని అనుకుంటున్నారట. 2024లో ఏపీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు విడుదల చేయాలనేది ప్లాన్.
నిజానికి, 'సింహా', 'లెజెండ్' అఖండ.. సినిమా ఏదైనా హిందూ ధర్మం యొక్క ప్రాముఖ్యాన్ని వివరిస్తూనే రాజకీయాల ప్రస్తావన తీసుకువచ్చారు. తాజాగా భగవంత్కేసరిలో కూడా రాజకీయ డైలాగులు కచ్చితంగా ఉంటాయి. సినిమాకు ముందే ఏపీకి చెందిన మంత్రిని టార్గెట్ చేసిన విషయం తెలిసిందే.

### తెలంగాణ రజాకార్


ఏపీలో రాజకీయ సినిమాలు వరుసగా వస్తుంటే.. ఇప్పుడు తెలంగాణలోనూ అదే మొదలైంది. తెలంగాణపై ఫోకస్ పెంచిన బీజేపీ.. కేసీఆర్ పాలనను చూపిస్తూనే రజాకార్ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా బీజేపీ నేత నారాయణరెడ్డి నేతృత్వంలో రూపుదిద్దుకున్నది. దీంతో ఇది కేసీఆర్కు వ్యతిరేకంగా ఉంటుందనేది స్పష్టత వస్తున్నది. రజాకార్ సినిమాపై ఇటు ప్రభుత్వం కూడా కొంత నజర్ పెట్టింది.
మరోవైపు ఉద్యమ సింహం అంటూ సీఎం కేసీఆర్పైనా సినిమాలు వస్తున్నాయి. గతంలో ఇదే పేరుతో ఓ సినిమాను మార్కెట్లోకి వదిలారు. ఇప్పుడు ఎన్నికల సమయంలో కూడా అతి త్వరలోనే ఓ సినిమా రానున్నట్లు సమాచారం.

### జాతీయ స్థాయిలోనే ఇదే ట్రెండ్

నిజానికి, 2019 లో లోక్సభ ఎన్నికలకు కొద్ది నెలల ముందు రెండు రాజకీయ సినిమాలు వచ్చాయి. ఈసారి కూడా రెండు సినిమాలు తెరకెక్కుతున్నాయి.






ఈసారి కూడా రెండు సినిమాలు తెరకెక్కుతున్నాయి. భారతదేశవు ఉక్కు మహిళ ఇందిరా గాంధీ పాత్రతో ఎమర్జెన్సీ చిత్రం. దీని విడుదల తేదీ ఇంకా రాలేదు. 2024లో విడుదల చేస్తామని తాజాగా ప్రకటించారు. ఇందిరాగాంధీ పాత్రలో కంగనా రనౌత్ నటిస్తున్నారు. ఇక, మేఘనా గుల్జార్ దర్శకత్వం వహిస్తున్న సామ్ బహదూర్ చిత్రంలో విక్కీ కౌశల్ ఫీల్డ్ మార్షల్ సామ్ మానెక్షా పాత్రలో నటించారు.




భారతదేశవు ఉక్కు మహిళ ఇందిరా గాంధీ పాత్రతో ఎమర్జెన్సీ చిత్రం. దీని విడుదల తేదీ ఇంకా రాలేదు. 2024లో విడుదల చేస్తామని తాజాగా ప్రకటించారు. ఇందిరాగాంధీ పాత్రలో కంగనా రనౌత్ నటిస్తున్నారు. ఇక, మేఘనా గుల్జార్ దర్శకత్వం వహిస్తున్న సామ్ బహదూర్ చిత్రంలో విక్కీ కౌశల్ ఫీల్డ్ మార్షల్ సామ్ మానెక్షా పాత్రలో నటించారు.
మరోవైపు సినిమా చూసే ప్రేక్షకులు కూడా ఇప్పుడు రాజకీయ ఆలోచనలతో కూడిన సినిమాలకే ఎక్కువ మొగ్గు చూపుతున్నారు. డిసెంబర్ 2022లో జరిగిన సెంటర్ ఫర్ పాలసీ రీసెర్చ్ మిలీనియల్ సర్వేలో, 46 శాతం మంది సినిమాల్లో దేశం చరిత్ర, రాజకీయ దృాఎశ్యాలు ప్రతిబింబించేలా ఉండాలని వెల్లడించారు. అందుకే నిర్మాతలు, దర్శకులు కూడా వాటిపైనే ఫోకస్ పెడుతున్నారు. ప్రతి రాజకీయ చిత్రానికి కొన్ని సందర్భాల్లో నిర్మాతలు దొరకడం లేదు. గాంధీ వర్సెస్ గాడ్సే చిత్రం కోసం –దర్శకుడు రాజ్కుమార్ సంతోషి కొన్నేండ్లు ప్రొడ్యూసర్ కోసం వెతికిన విషయం తెలిసిందే.

– పర్వీన్‌బాబి





(బిగ్‌బాస్ షో... అప్‌డేట్స్)

# శివాజి హౌస్ నుంచి ఎందుకు బయటకు వచ్చాడు?

**బిగ్ బాస్ సీజన్ 7 లో ఇంటి పెద్దగా మంచి చెడులను చూస్తూ తన ఆట ఆడుతున్నాడు శివాజి. ముఖ్యంగా పల్లవి ప్రశాంత్, ప్రిన్స్ యావర్ లకు ఫుల్ సపోర్ట్ అందిస్తూ వారి ఆట మెరుగుపరచేందుకు సహకరిస్తున్నాడు శివాజి. అయితే సోమవారం ఎపిసోడ్ లో శివాజి బయటకు వచ్చినట్టు చూపించారు. రెండు వారాల క్రితం శివాజి టాస్క్ లో భాగంగా రైట్ హ్యాండ్ కాస్త బెనికి నట్టు అనిపించగా అతను అప్పటి నుంచి ఆ చేయి వాడట్లేదు.**

ఈ వీకెండ్ లో నయని ఎలిమినేషన్ టైం లో శివాజి నాగార్జునని తన హ్యాండ్ సహకరించట్లేదు తనని ఎలిమినేట్ చేయమని అడుగుతాడు. అతని నొప్పిని అర్థం చేసుకున్న నాగార్జున బిగ్ బాస్ నిర్వాహకులకు అతనికి స్కానింగ్ అవసరమని చెప్పి ఉండొచ్చు. అందుకే శివాజిని స్కానింగ్ కోసం బయటకు పంపించారు. ఆ తర్వాత వెంటనే అతన్ని మళ్లీ హౌస్ లోకి పంపించారు. శివాజి బయట ఎంతసేపు ఉన్నాడు అన్నది తెలియదు కానీ సోమవారం ఎపిసోడ్ లోనే అతను బయటకు వెళ్లడం మళ్లీ లోపలకు రావడం చూపించారు. శివాజి వెళ్తున్నాడు అనగానే హౌస్ లో



ముఖ్యంగా పాత కంటెస్టెంట్స్ అంతా కూడా షాక్ అయ్యారు. పల్లవి ప్రశాంత్, యావర్ అయితే కాస్త ఎమోషనల్ అయ్యారు. మిగతా హౌస్ మెట్స్ కూడా ఎమోషనల్ అయ్యారు. అయితే ఆయన స్కానింగ్ కి వెళ్లి మళ్లీ వస్తానని చెప్పి వెళ్లారు. అన్నట్టుగానే మళ్లీ హౌస్ లోకి వచ్చారు. అయితే ఆడియన్స్ ని ఎంగేజ్ చేసేందుకు శివాజి హౌస్ నుంచి బయటకు వెళ్లే ప్రోమోని అతనేదో ఎలిమినేట్ అయ్యాడు అన్నట్టుగా చూపించారు. ప్రశాంత్ నీల్ సలార్లో అసలు ట్విస్ట్ అదేనా? బిగ్ బాస్ ఆడియన్స్ ని ఎంగేజ్ చేసేందుకు ఇలాంటి గిమ్మిక్కులు చాలా చేస్తుంది. ఇక మండే నామినేషన్స్ కార్యక్రమం షురూ అయ్యింది. సగానికి పైగా హౌస్ మెట్స్ నామినేషన్స్ వేశారు. అయితే పూర్తి నామినేషన్స్ ఈరోజు పూర్తవుతాయి. సో నామినేషన్స్ లో ఎవరెవరు ఉన్నారన్నది ఈరోజు ఎపిసోడ్ లో తెలుస్తుంది. ప్రిన్స్ యావర్ ఈ వారం కెప్టెన్ అయినందున అతన్ని ఎవరు నామినేట్ చేయలేదు. మిగతా వారిలో ఒక్క నామినేషన్ పడిన వారిని కూడా నామినేషన్స్ లో ఉంచాడు బిగ్ బాస్. అయితే ఎక్కువగా భోలే శావలి, ఆ తర్వాత అశ్వినికి నామినేషన్స్ పడినట్టు తెలుస్తుంది.

'బిగ్ బాస్ 7'లో రచ్చ రచ్చ .. భోలే షావలిపై ప్రియాంక – శోభ ఫైర్!

## వైల్డ్ కార్డు ఎంట్రీ ఇచ్చిన 'భోలే షావలి'

**అతణ్ణి నామినేట్ చేసిన శోభ**
**ఆమె తీరు పట్ల అతని అసహనం**

**ఆయన ధోరణి పట్ల మండిపడిన ప్రియాంక**
**హౌస్ లో వేడివేడిగా ఉన్న వాతావరణం**

'బిగ్ బాస్ సీజన్ 7' మొదలైపోయి అప్పుడే 40 రోజులు దాటిపోయింది. ఈ 40 రోజుల్లో హౌస్ లో నుంచి చాలామంది బయటికి వెళ్లిపోయారు. ఈ నేపథ్యంలోనే కొంతమంది 'వైల్డ్ కార్డు' ఎంట్రీ ఇచ్చారు. వాళ్లలో ఒకరుగా సంగీత దర్శకుడు 'భోలే షావలి' కూడా ఉన్నాడు. నామినేషన్స్ ప్రక్రియలో భాగంగా నిన్న పెద్ద రచ్చనే జరిగింది.

'భోలే షావలి' ముందున్న 'కుండ' పగలగొట్టి అతణ్ణి నామినేట్ చేయడానికి శోభ సిద్ధపడింది. అయితే అందుకు ఆమె చెప్పిన రీజన్ పట్ల అతను అభ్యంతరాన్ని వ్యక్తం చేశాడు. 'బిగ్ బాస్' హౌస్ లో 'మోనిత'ను చూస్తున్నట్టుగా ఉందని, గతంలో ఆమె ఒక సీరియల్లో పోషించిన పాత్రను ఉద్దేశించి భోలే షావలి మాట్లాడాడు. దాంతో తనకి గుర్తింపు తెచ్చిందే ఆ పాత్ర అంటూ శోభ ఫైర్ అయింది.

ఒకరినొకరు ఎద్దేవా చేసుకుంటూ చాలా దూరం వెళ్లారు. 'నీకు సెన్స్ లేదు' అని శోభా అంటే, 'నిన్ను ఎర్రగడ్డ



హాస్పిటల్ కి తీసుకుని వెళ్లాలి' అని అతను అన్నాడు. ఆ సమయంలో అతను ఒక బూతు మాట అనడంతో, అలా మాట్లాడటం కరెక్టు కాదంటూ ప్రియాంక ముందుకు వచ్చింది. దాంతో ఆమెతోను భోలే షావలి వాదనకి దిగాడు. ఆ తరువాత అతను సారీ చెప్పడానికి ట్రై చేసినా, అందుకు వారు నిరాకరించడం నిన్న జరిగిన ఎపిసోడ్ హైలైట్ గా చెప్పుకోవాలి.

బిగ్బాస్ సీజన్–7 ప్రతి నామినేషన్స్ చాలా ఆసక్తికరంగా జరుగుతుంటాయి. అలాగే ఊహించని కంటెస్టెంట్ ఎలిమినేట్ అవుతుంటారు. అయితే ఈ వారం నామినేషన్స్ లో ఏడుగురు ఉన్నారు. అమర్ దీప్, శోభా శెట్టి, యావర్, పూజ మూర్తి, అశ్విని, టేస్టీ తేజ, నయని పావని నామినేషన్స్ లో ఉన్నారు. ఓటింగ్ కూడా పోటాపోటీగా జరుగుతున్నాయి.

తాజాగా, ఈ వారం నామినేషన్స్ లో ఓటింగ్ ప్రకారం శోభా శెట్టి ఎలిమినేట్ అవుతుందని తెలుస్తోంది. ఇన్స్టాగ్రామ్లో ఓ పోస్ట్ వైరల్ అవుతోంది. అందులో మొదటి స్థానంలో యావర్ ఉండగా, తర్వాత అమర్, తేజ, అశ్విని, నయని, పూజా ఉన్నారు. లీస్ట్ వోట్స్లో శోభా శెట్టి ఉంది. దీంతో ఈ వారం ఆమెనే ఎలిమినేట్ అవుతుందని వార్తలు గుప్పుమంటున్నాయి. ఇక ఆరో వారం ఎలిమినేట్ అవుతారో తెలియాలంటే ఆదివారం ఎపిసోడ్ వచ్చే వరకు వెయిట్ చేయాల్సిందే.



తెలుగులో ద బిగ్గెస్ట్ రియాలిటీ షో బిగ్ బాస్ ప్రేక్షకుల్లో ఎంతగానో గుర్తింపు తెచ్చుకుంది. ఇప్పటికే 6 సీజన్ సక్సెస్ఫుల్గా కొనసాగించిన ఈ రియాలిటీ షో ఇటీవల 7 సీజన్లోకి అడుగుపెట్టబోతుందంటూ ఒక వీడియో ప్రోమో రిలీజ్ చేశారు బిగ్ బాస్ టీం. ఇక బిగ్ బాస్ 7కి హోస్ట్గా నాగార్జున వ్యవహరించబోతున్నాడు. మరోసారి నాగార్జున ఈ బిగ్గెస్ట్ తెలుగు రియాల్టీ షోను హోస్ట్ చేయడం కన్ఫార్మ్ అయ్యింది.




ఇప్పటికే ఈ సీజన్లో పాల్గొనే కంటిస్టెంట్ల లిస్ట్ తయారైపోయింది అంటూ సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. వారిలో ఓ సెలబ్రిటీ జంట పాల్గొంటున్నారట. ఇప్పటికే తెలుగు సీరియల్స్ లో మంచి పాపులారిటీ సంపాదించుకున్న ఆ జంట అమర్దీప్ తేజస్విని కావడం విశేషం. వీరిద్దరు జంటగా బిగ్బాస్ హౌస్లోకి అడుగు పెట్టబోతున్నారంటూ సమాచారం.

జానకి కలగలేదు సీరియల్లో రామ్గా ఎంతో మంది ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు అమర్దీప్. అలాగే తేజస్విని కూడా కేరాఫ్ అనసూయ సీరియల్ లో హీరోయిన్గా నటిస్తుంది. దాంతోపాటే కొన్ని కన్నడ టీవీషోలలో కూడా కనిపించింది. సోషల్ మీడియాలో మంచి పాపులారిటీ సంపాదించుకున్న ఈ జంట బిగ్ బాస్కు వెళితే కచ్చితంగా మంచి గుర్తింపు తెచ్చుకుంటారు.

ఇప్పుడు ఈ జంట గురించే సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. వీరిద్దరికి గతంలో బిగ్ బాస్ షో లో పాల్గొన్న అరియానా, సోహెల్ మంచి స్నేహితులు కావడం విశేషం. ఈ జంట వారి ప్రేమ పెళ్లిలో కీలకంగా వ్యవహరించారు. దీంతో అమర్దీప్ తేజస్విని బిగ్ బాస్ కు వెళితే ఈ జంట సపోర్ట్ వారికి గట్టిగా ఉంటుందన్నడంలో సందేహం లేదు.

# ఓటీటీని కుదిపేస్తున్న కరీంనగర్ కుర్రాడు

ఓటీటీలో ఇటీవల విడుదలైన కాలా బార్బేరియన్ చాప్టర్ 1 హిందీ చిత్రం మంచి ఆదరణను దక్కించుకుంటోంది. ఓటీటీల్లో స్ట్రీమింగ్ అవుతున్న ఈ సినిమాలో కరీంనగర్ కుర్రాడు ప్రజ్ఞన్ విలన్గా నటించటం విశేషం. కాలా బార్బేరియన్ చాప్టర్ 1లో సైకో పాత్రల్లో ప్రజ్ఞన్ అద్భుతంగా నటించారని పత్రికలు ఆర్టికల్స్ రూపంలో ప్రశంసించాయి. పస్త్రుతం ప్రజ్ఞన్ ఒక తెలుగు సినిమాలో కూడా విలన్ పాత్రలో నటిస్తున్నారు.





ఈ సందర్భంగా ప్రజ్ఞన్ మాట్లాడుతూ ఈ సినిమాలో చయనిక చౌదరితో కలిసి నేను నటించిన సన్ని వేశాలకు చక్కటి ప్రశంసలు వచ్చాయి. పూణే ఫిల్మ్ ఇన్ స్టిట్యూట్లో శిక్షణ పొందిన పలువురు దర్శకులు ఫోన్ చేసి పశ్రంసించారు. అది నాకు మరింత ఉత్సాహాన్నిచ్చింది. అంతేకాకుండా నేను కొంతమంది దర్శకులకు ఈ సినిమా చూపించినప్పుడు చూసిన వెంటనేతెలుగు సినిమాలో ఒక ప్రముఖ హీరో సరసన అవకాశం ఇచ్చిన దర్శకుడు శ్రీని గారికి ధన్యవాదాలు . మల్టీపుల్ డిజార్డర్ క్యారెక్టర్కి స్కోపున్న పాత్ర దొరికింది. ఒక మంచి నటుడికి ఇంత కంటే కావలసిందేముంది. పూణే ఫిల్మ్ ఇన్స్టిట్యూట్లో యాక్టింగ్ కోర్సు ముగించుకోగానేఈ అవకాశం వచ్చింది. నా తొలి చిత్రానికే ఇంతటి పేరు రావడం నాకు చాలా ఆనందంగా వుంది అని ఆయన అన్నా రు. జింటో చాకో శామ్యూల్ దర్శకత్వం వహించిన కాలా బార్బేరియన్ చిత్రంలో వరుణ్ సింగ్ రాజ్పుత్, స్తుతి త్రివేది జంటగా నటించారు.

హారర్ థ్రిల్లర్ జోనర్ కి ఓటీటీ ఫ్లాట్ ఫామ్ పై మంచి క్రేజ్ ఉంది. అందువలన తెలుగు వైపు నుంచి కూడా ఈ తరహా సిరీస్ లు వస్తున్నాయి. అలా తాజాగా 'హాట్ స్టార్' సెంటర్ కి వచ్చిన సిరీస్ గా 'మాన్షన్ 24' కనిపిస్తుంది. భారీ తారాగణంతో ట్రైలర్ తోనే ఆసక్తిని పెంచిన సిరీస్ ఇది. గతంలో 'రాజుగారి గది' వంటి హారర్ థ్రిల్లర్ చిత్రాలను అందించిన ఓంకార్, ఇప్పుడు అదే జోనర్ లో ఈ సిరీస్ ను అందించాడు. ఈ సిరీస్ ప్రధానమైన కథాంశం ఏమిటి? అది ఎంతవరకూ భయపెట్టిందనేది ఇప్పుడు చూద్దాం.

కాళిదాసు (సత్యరాజ్) ఆర్కియాలజీ డిపార్టుమెంటులో పనిచేస్తూ ఉంటాడు. భార్య (తులసి) .. కూతురు అమవెత (వరలక్ష్మి శరత్ కుమార్) ఇది అతని కుటుంబం. అమ ఎత ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్టుగా పనిచేస్తూ ఉంటుంది. ఒక రోజున ఆఫీసుకి వెళ్లిన కాళిదాసు కనిపించకుండాపోతాడు. తవ్వకాల్లో బయటపడిన జాతీయ సంపదను తీసుకుని అతను పారిపోయాడనే వార్త గుప్పుమంటుంది. మీడియాలోను .. జనంలోను అదే విషయానికి సంబంధించిన టాక్ నడుస్తూ ఉంటుంది. తన తండ్రిలాంటి నిజాయితీపరుడిపై అలాంటి నిందపడటం అమవెతకి చాలా బాధకలిగిస్తుంది.

కాళిదాసుపై జరుగుతున్న ప్రచారాన్ని ఆయన భార్య తట్టుకోలేక, అనారోగ్యంతో హాస్పిటల్ పాలవుతుంది. తన తల్లి కోలుకోవాలంటే .. తన తండ్రి తిరిగిరావలసిందేననే విషయం అమవెతకి అర్థమవుతుంది. ఆర్కియాలజి డిపార్టుమెంటువారినీ .. పోలీస్ డిపార్టుమెంటువారిని కలిసి, పరిస్థితిని వివరిస్తుంది. తన తండ్రి నిజాయితీపరుడని చెప్పడానికి ప్రయత్నిస్తుంది. అయినా వాళ్లు వినిపించుకోరు. తన తండ్రి చివరగా పాడుబడిన 'మాన్షన్'కి వెళ్లాడని తెలుసుకున్న అమవెత, అక్కడికి బయల్దేరుతుంది.

'మాన్షన్' సమీపంలో ఒక చిన్న ఇల్లు ఉండటం గమనించి అక్కడికి వెళుతుంది. అక్కడ ఆమెకి ఆ 'మాన్షన్' వాచ్ మెన్ (రావు రమేశ్) కనిపిస్తాడు. ఆ మాన్షన్ లోకి ఎవరూ వెళ్లకుండా చూడటం కోసమే తాను అక్కడ ఉంటున్నట్టుగా చెబుతాడు. ఆ మాన్షన్ పై ఒక ఆర్టికల్ రాయడానికి వచ్చినట్టుగా అమవెత చెబుతుంది. దాంతో ఆ మాన్షన్ లో దెయ్యాలు ఉన్నాయని అంటూ, గతంలో ఆ మాన్షన్ లోని ఏయే రూమ్ లో ఎవరెవరు చనిపోయారో, ఆ మరణాల వెనుక దెయ్యాలు ఉండటానికి కారణమేమిటో చెబుతాడు. శిథిలావస్థలో ఉన్న ఆ మాన్షన్ లోకి వెళ్లొద్దనీ, అలా వెళ్లినవారెవరూ తిరిగిరాలేదని అమవెతతో వాచ్ మెన్ చెబుతాడు. అయినా అతని మాటలను పట్టించుకోకుండా అమవెత లోపలికి వెళుతుంది. అక్కడ ఏం జరుగుతుంది? ఎలాంటి అనుభవాలు అమవెతకి ఎదురవుతాయి?



కాళిదాసు ప్రాణాలతోనే ఉంటాడా? అక్కడి నుంచి అమ ఎత బయటపడగలుతుందా? మాన్షన్ చుట్టూ అల్లుకున్న చీకటి రహస్యాలు ఏమిటి? అనే ఆసక్తికరమైన అంశాలను టచ్ చేస్తూ ఈ కథ నడుస్తుంది.

ఈ సిరీస్ కి మయూఖ్ ఆదిత్య కథను అందించాడు. ఆ కథకి ఓంకార్ దవృశ్య రూపాన్ని ఇచ్చాడు. ఒక పాడుబడిన బంగ్లా .. ఆ వైపు వెళ్లడానికి కూడా జనాలు భయపడేంత చరిత్ర ఆ మాన్షన్ కి ఉంది. కనిపించకుండాపోయిన తన తండ్రిని వెతుకుతూ ఆ బంగ్లాలోకి అడుగుపెట్టిన ఒక అందమైన యువతికి ఎలాంటి పరిస్థితులు ఎదురయ్యాయి? అనే విషయాన్ని ట్రైలర్ తో చెబుతూ అందరిలో ఆసక్తిని రేకెత్తించారు. అప్పటి నుంచి ఈ సిరీస్ కోసం అంతా వెయిట్ చేస్తూ వచ్చారు.

ఈ సిరీస్ కి సంబంధించిన 6 ఎపిసోడ్స్ ను స్ట్రీమింగ్ చేశారు. వరలక్ష్మి శరత్ కుమార్ ప్రధానమైన పాత్రను పోషించిన ఈ సిరీస్ ఆశించిన స్థాయిని అందుకోగలిగిందా? హారర్ థ్రిల్లర్ జోనర్ ను ఇష్టపడే ఆడియన్స్ అంచనాలను చేరుకోగలిగిందా? అంటే .. లేదనే చెప్పాలి. 'రైటర్ చతుర్వేది' ఎపిసోడ్ పెద్దగా భయపెట్టలేకపోయింది. దానితో ఫస్టు ఎపిసోడ్ నే నిరాశపరిచినట్టుగా అనిపిస్తుంది.

ఇక స్వప్న – బేబి (అవికా గోర్ – మానస్) ఎపిసోడ్, దేవుడమ్మ (నళిని) ఎపిసోడ్ ఫరవాలేదు. మళ్లీ రాజు (అమర్) ఎపిసోడ్ .. లిల్లీ ( నందూ) ఎపిసోడ్ కూడా అంత ఎఫెక్టివ్ గా అనిపించవు. నందూ ఎపిసోడ్స్ చూస్తుంటే, హారర్ థ్రిల్లర్ జోనర్ దాటేసి .. హాలీవుడ్ సైకో థ్రిల్లర్ సినిమాను చూస్తున్నట్టుగా అనిపిస్తుంది. ప్రతి ఎపిసోడ్ లోను దెయ్యాల పాత్ర ఉంటున్నప్పటికీ, సైకలాజికల్ గా అమవెత రీజన్ చెబుతూ ఉంటుంది.

సాధారణంగా హారర్ థ్రిల్లర్ జోనర్ అనగానే, అక్కడ కథాకథనాల కంటే కూడా, కెమెరా వర్క్ .. బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ప్రధానమైన పాత్రను పోషిస్తాయి. కానీ ఇక్కడ ఇవి ఆశించిన స్థాయిలో మెప్పించలేకపోయాయి. వికాస్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ .. రాజశేఖర్ ఫొటోగ్రఫీ ఫరవాలేదు .. ఎడిటింగ్ పరంగా కూడా ఓకే. అయితే తెల్లని కనుగుడ్లతో హాలీవుడ్ మార్క్ దెయ్యాలను చూపించడం .. మాన్షన్ ఎంపిక కూడా అదే ఫీలింగును కలిగిస్తూ ఉంటుంది.

వరలక్ష్మి శరత్ కుమార్ నటన గురించి ప్రత్యేకంగా చెప్పుకోవలసిన పనిలేదు. రావు రమేశ్ .. తన మార్క్ నటన చూపించాడు. నళిని పాత్ర కాస్త అతిగా అనిపిస్తుంది. సత్యరాజ్ .. తులసి . జయప్రకాశ్ .. సూర్య వంటి మంచి ఆర్టిస్టులను పెట్టుకున్నారుగానీ, ఆ స్థాయికి తగినట్టుగా పాత్రలను డిజైన్ చేయలేకపోయారు. అవికా .. అభినయ .. బిందుమాధవి నటన ఓకే. విద్యుల్లేఖను పెట్టుకుని కూడా కామెడీని వర్కౌట్ చేయలేకపోయారు. అయ్యప్ప పి. శర్మ పాత్రకి గల ప్రయోజనం ఏమిటనేది అర్థం కాదు.



ఒక్కో ఎపిసోడ్ లో ఒక్కో దెయ్యం కథను చూపించడమనే ఆలోచన బాగుంది. కానీ ఆ దెయ్యాల కథలను అంతే ఎఫెక్టివ్ గా తయారు చేసుకుని ఉంటే బాగుండేది. కొన్ని చోట్ల లాజిక్ మిస్సయ్యారు. 'మాన్షన్'కి సంబంధించిన ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్స్ లోను, ఈ కథలోని పాత్రలు తప్ప మరెవరూ అక్కడ కనిపించకపోవడం మైనస్ గా అనిపిస్తుంది. నరమానవుడు కనిపించని హోటల్లో ఫ్యామిలీతో వచ్చి దిగడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.

ఒక సాధారణ పాత్రలో బాగా క్రేజ్ ఉన్న సీనియర్ ఆర్టిస్టును చూపించినప్పుడే, ఆ పాత్ర వెనుక ఏదో ఉంటుందనే విషయాన్ని ప్రేక్షకులు ఈజీగా గెస్ చేస్తారు. అలాగే వరలక్ష్మి శరత్ కుమార్ సుత్తితో గోడను బద్దలు కొట్టినప్పుడు కూడా లాజిక్ మిస్సయింది. ఇలాంటివే మరొకొన్ని కనిపిస్తాయి. నిర్మాణ విలువల పరంగా .. ఫొటోగ్రఫీ .. బ్యాక్ గౌండ్ స్కోర్ పరంగా ఈ సిరీస్ కి కాస్త ఎక్కువ మార్కులు దక్కుతాయి. మొత్తం 6 ఎపిసోడ్స్ లో 3 ఎపిసోడ్స్ మాత్రమే ఫరవాలేదనిపిస్తాయంతే.

# ఎ1లో మాయాబజార్ పాత్రధారులు




ఎ1 సాంకేతికత ఇప్పుడు అంతా మార్చేస్తోంది. ముఖ్యంగా సోషల్ మీడియాల్లోతో రూపొందించిన విజువల్స్ షాక్ కి గురి చేస్తున్నాయి. అందాన్ని పదింతలు చేసే మాయాజాలం ఏఐతో సాధ్యమవుతోంది. ఇప్పటికే ఏఐ న్యూస్ యాంకర్లు పుట్టుకు రావడంతో ఈ రంగంలో యాంకర్లకు ముప్పు ఎదురవుతుందన్న ఆందోళన పెరిగింది. అంతేకాదు స్టార్లను ఏఐలో కొత్తగా ఆవిష్కరిస్తూ టెక్నాలజీ పవరేంటో చూపిస్తున్నారు. ఇప్పుడు నాటి మేటి క్లాసిక్ హిట్ సినిమా 'మాయాబజార్' పాత్రధారుల్ని ఏఐలో ఆవిష్కరిస్తే ఎలా ఉంటుందో ప్రదర్శించిన వీడియో ఒకటి వైరల్‌గా మారింది. లార్డ్ శ్రీకృష్ణుడిగా మాయాబజార్‌లో ఎన్టీఆర్ నటించగా, ఏఐలో ఆ పాత్రను జూనియర్ ఎన్టీఆర్‌తో పర్ఫెక్ట్‌గా రీప్లేస్ చేసారు. అభిమన్యుడిగా ఏఎన్నార్ నటించగా, అక్కినేని నాగచైతన్యతో ఆ పాత్రను రీప్లేస్ చేసారు.

అలాగే సావిత్రి పోషించిన శశిరేఖ పాత్రను అనుష్కతో రీప్లేస్ చేయడం ఆసక్తిని కలిగిస్తోంది. హిడింబిగా రష్మిక, ఘటోత్కచుడిగా మోహన్ బాబు, శకునిగా రావు రమేష్, బలరాముడిగా రానా, సుభద్రగా సాయి పల్లవిని రీప్లేస్ చేయడం ఎగ్జయిట్ చేస్తోంది. మాయాబజార్ కథాకమామీషు: మాయాబజార్ .. ఔత్సాహిక ఫిలిం మేకర్స్ తప్పనిసరిగా చూడాల్సిన మేటి క్లాసిక్ సినిమా. ఆకర్షణీయమైన విజువల్స్, మనోహరమైన కథ, అద్భుత స్క్రీన్ ప్లే, లార్జర్ దేన్ లైఫ్ ప్రపంచం, లిరికల్ ఇంటర్ల్యూడ్లు, .. ఇవన్నీ చెప్పుకోదగ్గవి. రాక దశాబ్దాల ముందే దర్శకుడు కె.వి.రెడ్డి మాయాబజార్లో ఒక అద్భుతాన్ని సృష్టించారు. ఆ యుగానికి చెందిన మరో పౌరాణిక ఫాంటసీకి దర్శకత్వం వహించిన రెడ్డి మహాభారతం నుండి శశిరేఖా పరిణయం స్ఫూర్తితో ముందడుగు వేసారు. ఆధునిక-కాల సారూప్యతను చూడాలంటే.. నాటి మేటి క్లాసిక్ చిత్రం రాజమౌళి మగధీర -బాహుబలిని తెరకెక్కించడం కంటే అనేక రెట్లు కష్టతర మైన పని అని చెప్పాలి. చిన్నప్పుడు మాయాబజార్ చూడగానే అమ్మమ్మ వినిపించిన కథలనే తెరపైకి సజీవంగా తెచ్చారని భావిస్తాం. ఏదైనా సాధ్యమయ్యే మాయా ప్రపంచం సినిమా అని నిరూపించారు. కొన్నేళ్లుగా ఈ చిత్రాన్ని నిర్మించిన యుగాన్ని పరిగణనలోకి తీసుకుంటే, మరవురాని మాయాజాలంగా మాయాబజార్ ఎప్పటికీ నిలిచి ఉంది. 1957లో రెడ్డీస్ విజన్కి జీవం పోయడానికి లెజెండరీ విజయవాహినీ స్టూడియోస్కు చెందిన దాదావు 500 మంది టెక్నీషియన్లు అవసరమయ్యారు. మార్కస్ బార్ట్లీ కెమెరా పనితనం నుండి స్వరమాంత్రికుడు ఘంటసాల సంగీతం వరకు.. పింగళి నాగేంద్రరావు మరవురాని సాహిత్యం నుండి చిత్ర తారాగణం వరకు.. మాయాబజార్ కోసం పని చేసిన వారంతా అమోఘమైన కృాఎషి చేసారు. ఈ చిత్రంలో తెలుగు పరిశ్రమలోని పెద్ద స్టార్స్ ఎన్టీఆర్ కృష్ణుడిగా, ఏఎన్నార్ అభిమన్యుడుగా నటించారు. ఈ చిత్రంలో నిజమైన హీరోలు సావిత్రి - రంగారావు. ఎస్వీఆర్ ఘటోత్కచుడిగా అద్భుతంగా నటించి మెప్పించారు. మహాభారతంలోని భీము డి కుమారుడు ఘటోత్కచుడు. ఈ చిత్రంలో ప్రధాన పాత్రధారి. శశిరేఖగా (శశిరేఖ రూపంలో ఘటోత్కచగా) సావిత్రి తన అద్భుత అభినివేశంతో ఒక చరిత్రగా మారారు. అది ఆమెకు మహానటి (గొప్ప నటి) అనే పేరు తెచ్చిపెట్టింది.



(ఎస్.వి. రంగారావు) రాక్షస వంశీకురాలైన హిడింబి (సూర్యకాంతం), పాండవుల్లో రెండవ వాడైన భీమసేనుల కుమారుడు. అతను అడవిలో ఆశ్రమం నిర్మించుకుని, తన అనుయాయులకు నాయకత్వం వహిస్తూ, పాండవులకు అవమానాలు చేసిన కౌరవులపై ద్వేషం పెంచుకుని జీవిస్తూంటాడు. అతని ఆశ్రమం సమీపంలోకి అభిమన్యుడు, సుభద్ర ఉన్న రథం రాగానే ఎవరో నరులు అనుకుని వెంటనే తన రాక్షస వీరుల్ని పంపి చిత్తుచేయబోతాడు. తర్వాత స్వయంగా తానే వీరిని ఎదుర్కొన్నా, ఆమె తన బాబాయి అర్జునుడి భార్య సుభద్రాదేవి అన్న సంగతి తెలుసుకుని సగౌరవంగా తీసుకువెళ్తాడు. వారిద్దరికీ అతిథి సత్కారాలు జరిపించాకా, సుభద్రకు జరిగిన అవమానాన్ని తెలుసుకుని శశిరేఖను తీసుకువచ్చేందుకు ద్వారకకు బయలుదేరుతాడు.



అర్ధరాత్రి ద్వారకకు చేరుకుని అక్కడ శశిరేఖ ఎవరో తెలియక కళ వళపడి, చివరకు మాయావేషంలోని కృష్ణుడిని కలుసుకుం టాడు. కృష్ణుడు నిజరూపంలో కనిపించి అతనికి ఉపాయం ఉపదేశిస్తాడు. కృష్ణుడు చెప్పినదాని ప్రకారం నిద్రిస్తున్న శశిరేఖను తన ఆశ్రమానికి తీసుకువెళ్తాడు, తానే మాయా శశిరేఖ(సావిత్రి)గా రూపం ధరించి వచ్చి ద్వారకలో ఆమె శయ్యపై నిద్రిస్తాడు. అలానే తన అనుచరుడైన చిన్నమయ్య, లంబు, జంబులను తీసుకువచ్చి కౌరవులకు ఓ మాయా నగరాన్ని విడిదిగా సృష్టించమని సూచిస్తాడు. తమ తరఫున కురువృద్ధులకు అనారోగ్యంగా ఉందని వంకలు చెప్పి దుర్యోధన, దుశ్శాసన,



కర్ణ, శకునులతో పాటుగా వందమంది తమ్ములతో, భార్య భానుమతితో లక్ష్మణ కుమారుని వివాహానికి తరలివస్తారు. ముందుగా పెళ్ళికూతురుని చూడాలని పిలిపించిన లక్ష్మణ కుమారుని ఆటపట్టించి, శకునినీ, భానుమతీ దేవినీ అల్లరిపెడుతుంది మాయా శశిరేఖ. పెళ్ళికొడుకు తరఫున వచ్చిన శర్మ, శాస్త్రి, సారథి వంటివారిని కని కట్టు చేసి, మాయ చేసి బాధలు పెడతారు చిన్నమయ్య, లంబు, జంబు. మాయా శశిరేఖ రూపం విడిచిపెట్టి ఘటోత్కచుడు పెళ్ళి భోజనం అంతా ఒక్కడే తినేస్తాడు, తిన్న భోజనం లేదనుకునేలోపు మళ్ళా సృాఎష్టిస్తాడు చిన్నమయ్య. కౌరవులు, హస్తినాపురి జనాలు మాయాబజారులో రకరకాల వస్తువులు తీసుకుంటారు. ద్వారకలో మాయా శశిరేఖ, లక్ష్మణ కుమారుడితో పెళ్ళి వేడుకల్లో కాలు తొక్కేప్పుడు, చేయి పట్టుకునేప్పుడు మోటుగా చేసి బాధలు పెడుతుంది. అంతేకాక పీటల మీద జీలకర్రా బెల్లం పెట్టాల్సిన సమయానికి, తాళి కట్టే వేళకు కోతిలా, కొండముచ్చులా, దెయ్యంలా కనిపించి జడిపిస్తుంది. కౌరవులకు, యాదవులకు వాగ్వాదం ప్రారంభమై, చివరకు సత్యపీఠాన్ని తెప్పించి దానిపై నించోబెట్టగానే దాని ప్రభావంతో శకుని తాము చేసిన అకృాఎత్యాలు, ఈ పెళ్ళి విషయంలో చేసిన పన్నాగాలు బయటపెడతాడు. అంతటితో ఆ వివాహం రసాభాసగా ముగియడంతో, ఘటోత్కచుడు నిజరూపం ధరించి కౌరవులు ధరించిన మాయాబజార్ వస్తువులన్నీ పాములైపోగా, తన మాయతో దుష్టచతుష్టయాన్ని కట్టకట్టి హస్తినాపురికి పంపిస్తాడు.

# భగవంత్ కేసరి నా కెరీర్‌లో చాలా ప్రత్యేకంగా గుర్తుండిపోయే చిత్రం

**ఈ వారం సూర్యచిత్ర కథానాయిక**

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ హీరోగా సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో, ప్రముఖ నిర్మాణ సంస్థ షైన్ స్క్రీన్స్ బ్యానర్ లో రూపొందుతున్న మోస్ట్ అవైటెడ్ మూవీ భగవంత్ కేసరి'. కాజల్ అగర్వాల్ హీరోయిన్ గా నటిస్తుండగా శ్రీలీల కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం టీజర్, పాటలు, ట్రైలర్ ప్రతి ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ ని క్రియేట్ చేశాయి. భగవంత్ కేసరి దసరా కానుకగా అక్టోబర్ 19న విడుదల కానున్న నేపధ్యంలో శ్రీలీల విలేకరుల సమావేశంలో భగవంత్ కేసరి విశేషాలని పంచుకున్నారు.







**భగవంత్ కేసరి డాటర్ రోల్ చేయడం ఎలా అనిపించింది ?**

భగవంత్ కేసరి కథ నాకు చాలా నచ్చింది. గ్లామర్ రోల్స్ చేయడానికి చాలా సినిమాలు ఉంటాయి. ఒక ఎమోషనల్ డ్రైవ్, నటనకు ఆస్కారం వుండే సినిమా ఇది. నటనని నిరూపించుకునే సినిమాలా అనిపించింది. ఇప్పుడు కాకపొతే మరో కొంతకాలం తర్వాత ఇలాంటి పాత్ర చేయలేను. ఈ పాత్ర చేయడానికి ఇదే సరైన సమయం.

శ్రీలీల అనగానే ప్రేక్షకుల మనసులో డ్యాన్స్ అనే ముద్రపడిపోయింది. ఇది చాలా పాజిటివ్ అయినప్పటికీ ఒక నటిగా నన్ను నేను నిరూపించుకోవాలని వుంటుంది. ఈ సినిమాతో నాకు ఆ అవకాశం దొరికిందని అనిపించింది.

**మొదటిసారి బాలకృష్ణ గారు సెట్స్ కి వస్తున్నపుడు మీ రియాక్షన్ ఏమిటి ?**

మొదట షాట్ ట్రైలర్ లో చూపించిన ట్రైనింగ్. నేను పుష్ అప్స్ చేయాలి. కానీ చేయలేకపోతుంటాను. ఆయన పట్టుబట్టి చేయిస్తుంటారు. షాట్ అయిన తర్వాత నిజంగా నీకు పుష్ అప్స్ చేయడం రాదా ? అని అడిగారు. డైరెక్టర్ గారే అలా చేయమన్నారని చెప్పాను. (నవ్వుతూ) నిజానికి నాలో కొంచెం నెర్వస్ ఫీలింగ్ వుంది. ఆయన్ని కలసినప్పుడు ఒక భయం వుంది. ఐతే ఆయన్ని కలిసిన మరుక్షణమే ఆ భయం పోయింది. నిజంగా ఆయనకి యాప్ట్ పేరు పెట్టారు. ఆయనది పసి మనసు. చాలా స్వీట్.

**అనిల్ రావిపూడి గారి సినిమాల్లోని హీరోయిన్స్ కి ఒక ప్రత్యేకమైన స్టైల్ వుంటుంది. ఇందులో మీ పాత్రకు కూడా అలాంటి స్టైల్ ఇచ్చారా ?**

ఈ సినిమాతో అనిల్ రావిపూడి గారు కూడా ఒక డిఫరెంట్ స్టైల్ కి వచ్చారు. మీరు గమనిస్తే ప్రమోషనల్ మెటిరియల్ అన్నింట్లో ఆ డిఫరెన్స్ కనిపిస్తుంది.



ఇందులో నేను చేసిన విజ్జి పాత్ర కూడా చాలా డిఫరెంట్ గా వుంటుంది. విజ్జి పాప భయపడే అమ్మాయి. అదే సమయంలో చలాకీగా వుంటుంది.

**బాలకృష్ణగారు ఏవైనా ఇన్ పుట్స్ ఇచ్చారా ?**

బాలకృష్ణ గారు అపారమైన పరిజ్ఞానం కలిగిన వ్యక్తి. సినిమా కాకుండా చాలా రంగాలపై ఆయనకి చాలా పరిజ్ఞానం వుంది. నేను మెడిసిన్ పరీక్ష రాసి వచ్చిన తర్వాత అందులోని చాప్టర్స్ పై చాలా లోతైన పరిజ్ఞానంతో మాట్లాడేవారు. ఈయన మెడిసిన్ చేయలేదు కదా ఇదెలా తెలిసిందని ఆశ్చర్యపోయేదాన్ని. షూటింగ్ సమయంలో కూడా ఒక సీన్ ఎలా చేస్తే బావుంటుందో చెప్పేవారు. విజ్జి పాప., నేలకొండ భగవంత్ కేసరి.. ఈ రెండు పాత్రలు కూడా మాతో పాటే వచ్చేశాయి.

**కాజల్ గారితో వర్క్ చేయడం ఎలా అనిపించింది ?**

కాజల్ గారు బ్యూటీ విత్ బ్రెయిన్. అమేజింగ్ యాక్టర్. చాలా స్వీట్ హార్ట్. ఆమె టైమింగ్ అద్భుతం. చాలా మంచి సలహాలు ఇచ్చారు. చాలా విషయాలు నేర్పారు. కాజల్ గారితో వర్క్ చేయడం వండర్ ఫుల్ ఎక్స్పిరియన్స్. కాజల్ గారితో కాంబినేషన్ సీన్స్ వున్నాయి. ఆమె కామెడీ టైమింగ్ నాకు చాలా నచ్చింది. ఆమె నుంచి చాలా విషయాలు నేర్చుకోవాలి.

**ఇందులో మీకు సవాల్ తో కూడుకున్న సీన్ ఏమిటి ?**

ఈ సినిమా మొత్తాన్ని ఒక సవాల్ గా తీసుకున్నాను. ఒక ఆర్టిస్ట్ గా నన్ను నేను పరీక్షించుకునే సమయం సిట్యువేషన్ వచ్చింది. విజ్జి పాప పాత్ర నాలో వుండిపోయింది. ఆడ పిల్ల లేడీ పిల్లలా కాదు పులి పిల్లలా వుండాలనే ఓ డైలాగ్ ఇందులో వుంది. ఇది హీరో తపన. ఈ తపన ని ప్రేక్షకులు సరిగ్గా అర్ధం చేసుకోవాలంటే నేను సరిగ్గా చేయాలి. ఆ తపనతో ఈ సినిమా చేశాను.

ఈ పాత్ర ఖచ్చితంగా నన్ను మరింత ముందుకు తీసుకెళ్తుంది. ఇందులో ఫాదర్ డాటర్ ఎమోషన్ చాలా బ్యూటిఫుల్ గా వుంటుంది. నా పాత్రలో కూడా చాలా వైవిధ్యం వుంటుంది. అనిల్ రావిపూడి గారు అద్భుతంగా తీశారు. నా రియల్ లైఫ్ చిచ్చా మా అమ్మ. తను చిన్నప్పుడు చాలా ధైర్యంగా ఉండమని చిచ్చా లానే చెప్పేది. అందుకే ఈ కథతో చాలా కనెక్ట్ అయిపోయాను.

**ఇంత త్వరగా దాదాపుగా డజను సినిమాలకు చేరువైపోయారు ? ఎలా అనిపిస్తుంది ?**

చాలా ఆనందంగా వుంది. దేవుడికి, నాకు మొదట అవకాశం ఇచ్చిన రాఘవేంద్రరావు గారికి, నాపై నమ్మకం ఉంచిన ప్రతి దర్శకుడికి ధన్యవాదాలు. నిజానికి ఇది పెద్ద బాధ్యత గా భావిస్తున్నాను.

**ఆల్ ది బెస్ట్**

థాంక్స్

సూర్య చిత్ర

www.suryaa.com

శుక్రవారం 20 అక్టోబర్ 2023




# ఎమర్జెన్సీ వాయిదా



మొదటి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ రాజకీయ జీవితం ఆధారంగా కంగన రనౌత్ స్వీయా దర్శకత్వంలో 'ఎమర్జెన్సీ' తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఇందిరమ్మ ఆహార్యంలో కంగన ఒదిగిన విధానం.. ప్రచార చిత్రాలు సినిమాపై భారీ అంచనాలు పెంచేసాయి. కంగన ఖాతాలో మరో భారీ హిట్ ఖాయమంటూ కథనాలు వెడెక్కిస్తున్నాయి. రిలీజ్ సమయం కూడా దగ్గర పడటంతో! అభిమానుల్లో ఇందిరమ్మగా కంగన ఎలా మెప్పిస్తుందన్న ఉత్సాహం రెట్టింపు అవుతుంది. కండిషన్స్ పెడుతున్న రోజా! అన్ని పనులు పూర్తిచేసి నవంబర్ 24న రిలీజ్ చేయబోతున్నట్లు కొన్ని నెలల క్రితమే ప్రకటించారు. అయితే ఇప్పుడా తేది వాయిదా పడింది. అనూహ్యంగా సినిమాని ఇప్పుడు రిలీజ్ చేయలేమని కంగన అభిమానులకు షాక్ ఇచ్చింది. రిలీజ్ వచ్చే ఏడాది సాధ్యమవుతుందని.. తేది తర్వాత చెబుతానంటూ ట్విస్ట్ ఇచ్చింది. దీంతో సినిమా వాయిదా ఎందుకు పడ్డది? అన్న అంశంపై బాలీవుడ్ మీడియాలో విస్తృాఎతంగా ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలో కొన్ని కారణాలు తెరపైకి వస్తున్నాయి. బన్నీ చేసిన పనికి ఫుల్ ఖుష్ ఎమర్జెన్సీ లో కొన్ని సన్నివేశాలు పర్ఫెక్షన్ మిస్ అవుతున్నాయని..వాటికోసం కంగన మళ్లీ రీ షూట్ కి వెళ్లే ప్లాన్ లో ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. ఆసన్నివేశాలన్ని ఇందిరమ్మ పాత్రకు సంబంధించినవేనట. అంటే కంగనారనౌత్ చేసిన సన్నివేశాల్లోనే పర్ఫెక్షన్ రాలేదని తెలుస్తోంది. ఈ సినిమాకు తానే దర్శకురాలు. ఎడిటింగ్ టేబుల్ పై ఔట్ ఫుట్ చూసుకున్న సమయంలో కంగన సంతృాఎప్తి పడలేదుట. ఈ నేపథ్యంలో రీ షూట్ చేస్తే జరిగిన తప్పిదాల్ని సరిదిదొచ్చు అని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇది అసలు నిజం కంగన ఈ బయోపిక్ కంటే ముందు తమిళనాడు దివంగత ముఖ్యమంత్రి జయలలిత జీవిత కథలోనూ నటించిన సంగతి తెలిసిందే. 'తలైవి' టైటిల్ తో ఆ చిత్రాన్ని భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చింది. కానీ ఆ సినిమా వాటిని అందుకోవడంలో విఫలమైంది. ఈ నేపథ్యంలో కంగన విమర్శలు ఎదుర్కోవాల్సి వచ్చింది. మరోసారి 'ఎమర్జెన్సీ' విషయంలో అలాంటి అవకాశం ఇవ్వకుండా ముందుగానే జాగ్రత్త పడుతున్నట్లు తెలుస్తోంది.

# గోపీచంద్32 మిలాన్ చిత్రీకరణ షెడ్యూల్ పూర్తి

మాచో స్టార్ గోపీచంద్ హీరోగా శ్రీనువైట్ల దర్శకత్వంలో చిత్రాలయం స్టూడియోస్ ప్రొడక్షన్ నెం. 1గా ఒక హై-వోల్టేజ్ యాక్షన్ ఎంట ర్టైనర్ రూపొందుతోంది. మాస్, ఫ్యామిలీస్ ని సమానంగా మెప్పించే యాక్షన్, కమర్షియల్ ఎంట ర్టైనర్ లను అందించడంలో సిద్ధహస్తుడైన శ్రీను వైట్ల, గోపీచంద్ ను ఇంతకు ముందు చేయని పూర్తి భిన్నమైన పాత్రలో ప్రజెంట్ చేస్తున్నారు. భారీ బడ్జెట్తో లావిష్ గా రూపొందనున్న ఈ చిత్రం మిలాన్ షూటింగ్ షెడ్యూల్ పూర్తయింది. ఇటలీ, మిలాన్ లోని కొన్ని అద్భుతమైన లోకేషన్స్‌లో హీరో గోపీచంద్‌తో పాటు ఇతర తారాగణంపై కీలక సన్నివేశాలని చిత్రీకరించారు. స్టార్ కొరియోగ్రఫర్ శేఖర్ మాస్టర్ నేతృత్వంలో ఓ గ్రాండ్ సాం గ్ని కూడా ఈ షెడ్యూల్ పూర్తి చేశారు. సినిమాలో చాలా భాగం



విదేశాల్లోని కొన్ని అద్భుతమైన లొకేషన్లలో చిత్రీకరించనున్నారు. ప్రముఖ డిస్ట్రిబ్యూ టర్, ఎగ్జిబిటర్ వేణు దోనేపూడి ఈ చిత్రాన్ని చిత్రాలయం స్టూడియోస్ బ్యానర్పై అత్యుత్తమ ప్రొడక్షన్, టెక్నికల్ స్టాండర్డ్స్తో భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు.

# సాంగ్ చిత్రీకరణలో ఉపేంద్ర గాడి అడ్డా

కంచర్ల ఉపేంద్ర హీరోగా, సావిత్రి కృష్ణ హీరోయిన్ గా, ఆర్యన్ సుభాన్ ఎస్.కె. దర్శకత్వంలో ఎస్. ఎస్.ఎల్.ఎస్. క్రియేషన్స్ పతాకంపై కంచర్ల అచ్యుతరావు నిర్మిస్తున్న ఉపేంద్ర గాడి అడ్డా చిత్రం టైటిల్ సాంగ్ చిత్రీకరణ



హైదరాబాద్‌లోని రామోజీ ఫిలిం సిటీ లో జరుగుతోంది. పోకిరీ జులాయిలు లత్కోరు లంకాధిపతులు... దుశ్శాసన దుర్యోధన బధ్మాష బస్మాసురులు అంటూ సాగే ఈ పాటను హీరో కంచర్ల ఉపేంద్ర, వందమంది జూనియర్ ఆర్టిస్టులు, ఇరవై మంది డ్యాన్సర్ల పైన భారీగా చిత్రీకరిస్తున్నారు. ఈ పాట తర్వాత ఇంకో పాటను ఊటీలోని అందమైన లొకేషన్లలో చిత్రీకరించడంతో షూటింగ్ మొత్తం పూర్తవుతుంది. ఈ విషయాన్ని నిర్మాత కంచర్ల అచ్యుతరావు మీడియాకు తెలియజేస్తూ, సినీ హీరో కావాలన్న మా అబ్బాయి ఉపేంద్ర ఆసక్తిని గమనించి తనతో ఒకేసారి ఐదు సినిమాలు తీస్తున్నాను. ఐదు సినిమాలు వివిధ దశలలో ఉన్నాయి. మిగతా వాటికంటే ఈ సినిమానే ముందు పూర్తయింది. మరోవైపు ఎడిటింగ్ కూడా పూర్తయింది. ఈ నెల 29న మా అబ్బాయి పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమాను బహుమతిగా ఇవ్వాలని అనుకుంటున్నాను అని అన్నారు. దర్శకుడు ఆర్యన్ సుభాన్ ఎస్.కె. మాట్లాడుతూ , నేను చెప్పిన కథ నచ్చి, నిర్మాత, హీరో ఈ సినిమా చేసేందుకు ముందుకు వచ్చారు. ఉపేంద్ర ఓ కొత్త హీరోలా కాకుండా చక్కటి నటనను కనబరుస్తున్నారు. నిర్మాత సంపూర్ణ సహకారంతో పాటు వారు ఇచ్చిన స్వేచ్ఛ వల్ల మొదలు పెట్టిన నెల రోజుల్లో ఈ సినిమా షూటింగ్ పూర్తి చేయగలిగాను. చక్కటి కమర్షియల్ అంశాలతో కూడుకున్న మాస్ సినిమా ఇది.

# లాంచింగ్ కంటే ముందే హైప్

సినిమా పబ్లిసిటీ స్ట్రాటజీ మారిందా? కుర్రాళ్లు కొత్త స్ట్రాటజీతో మందు కెళ్తున్నారా? సినిమా లాంచింగ్ కంటే ముందే హైప్ తీసుకొచ్చే ప్రయ త్నాలు చేస్తున్నారా? అంటే అవుననే తెలుస్తోంది. ఒకప్పుడు సినిమా ప్రారంభ మైన తర్వాతే ఆ సినిమా విశేషాలు ఒక్కొక్కటిగా బయటకు వచ్చేవి. ఆ తర్వాత సెట్స్ నుంచి షూటింగ్ అప్ డేట్స్ మేకర్స్ రివీల్ చేసేవారు. అయితే ఇప్పుడా తరహా ప్రచారం పాతదైంది. కొత్త తరం దర్శకులంతా కొత్త స్ట్రాటజీతో ముందు కెళ్తున్నట్లు కనిపిస్తుంది. సినిమా ప్రారంభానికి







ముందే అనౌన్స్ మెంట్ వీడియోలతో సినిమాని ముందుగానే జనాల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. తాజాగా సిద్దు జొన్నల గడ్డ హీరోగా నటిస్తున్న 'తెలుసుకదా' అనౌన్స్ మెంట్ వీడియో తో ముందుకొచ్చిన సంగతి తెలిసిందే. ఈ చిత్రంతో స్టార్ రైటన్ రైటర్ కొన వెంకట్ కుమార్తె నీరజ దర్శకురాలిగా పరిచయమవుతుంది. కండిషన్స్ పెడుతున్న రోజా! అలాగే సంపత్ నంది సాయితేజ్ తో 'గాంజా శంకర్' తెరకెక్కిస్తున్నాడు. ఈ సినిమా కూడా ప్రారంభానికి ముందే ఓ వీడియో తో ముందుకొచ్చారు. అలాగే కింగ్ నాగార్జున నటిస్తున్న 'నాసామీరంగ' కూడా ఇంతే. నాగ్ లుక్ సైతం ఎలా ఉంటుందన్నది ముందుగానే రివీల్ చేసారు. అంతకు ముందు విక్రమ్ హీరోగా నటించిన 'మల్లన'కి ఇలాగే చేసారు. ఇంకా ముందుకెళ్తే కమల్ హాసన్.. చిరంజీవి సినిమాలకు ఇది జరిగింది. అయితే అప్పుడు విధానం పెద్దగా పాపు లర్ కాలేదు. తాజాగా కొత్త కుర్రాళ్లు చేస్తోన్న వినూత్న ప్రయత్నం యువతికి బాగా కనెక్ట్ అవుతుంది. సోషల్ మీడియా పూర్తి స్థాయిలో కి వినియోగంలోకి రావడంతో ఈరకమైన ప్రచారం ప్రారంభానికి ముందు ఓ రకమైన బజ్ ని క్రియేట్ చేస్తుంది. అయితే ఈ వీడియోలు యూనిక్ గా..ఎగ్జైట్ మెంట్ తీసుకొచ్చేలా ఉండాలి. అందులో ఎక్కడ తేడా జరిగిన సినిమాపై మొదటి వీడియో తోనే నెగిటివ్ ఇంప్రెషన్ పడిపోతుంది. అలాగే ఈ మధ్య కాలంలో సినిమా పూర్తయిన తర్వాత పబ్లిసిటీ కూడా ఇన్నో వేటివ్ గా చేస్తున్నారు. రొటీన్ గా చేస్తే కిక్కే ముందు..కొత్తగా చేస్తే మజా ఉందని భావించి మేకర్స్ ఎవరి ట్యాలెంట్ వారు చూపిస్తున్నారు.

# వృషభ ముంబైలో ప్రారంభమైన కొత్త షెడ్యూల్

టాలీవుడ్ యంగ్ హీరో రోషన్ మేకా, మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ ప్రధాన పాత్రల్లో నటిస్తోన్న పాన్ ఇండియా మూవీ 'వృషభ'... 'ది వారియర్ అరైజ్' ట్యాగ్ లైన్. శనయ కపూర్, జహ్రా ఖాన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కనెక్ట్ మీడియా, బాలాజీ టెలీఫిల్మ్స్, ఏవీఎస్ స్టూడియోస్ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. నంద కిషోర్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. అభిషేక్ వ్యాస్, విశాల్ గుర్నాని, జుహి పరేఖ్ మెహతా, శ్యామ్ సుందర్, ఏక్తా కపూర్, శోభా కపూర్, వరుణ్ మథూర్, సౌరభ్ మిశ్రాలు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఏకకాలంలో తెలుగు, మలయాళీ భాషల్లో తెరకెక్కిస్తున్న ఈ మూవీని హిందీ, కన్నడ, తమిళ భాషల్లోనూ రిలీజ్ చేయబోతోన్నారు.



రోజు రోజుకీ ఎక్స్పెక్టేషన్స్ను పెంచుకుంటూ అందరి దృష్టిని ఆకర్షిస్తోన్న ఈ సినిమా కొత్త షెడ్యూల్ శుక్రవారం ముంబైలో ప్రారంభమైంది. అక్టోబర్, నవంబర్ నెలల్లో ఈ భారీ షెడ్యూల్ను చిత్రీకరించేలా మేకర్స్ సన్నాహాలు చేశారు. షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. దసరా సందర్భంగా ఈ మూవీ రిలీజ్ డేట్ను అనౌన్స్ చేయబోతున్నట్లు దర్శక నిర్మాతలు ప్రకటించారు. వృషభ రిలీజ్ డేట్ ఎప్పుడు ఉంటుందనే ఆసక్తి అభిమానులతో పాటు సినీ లవర్స్, ట్రేడ్ వర్గాల్లోనూ క్రియేట్ అయ్యాయి. దసరా రోజున ఈ సస్పెన్స్కు తెరపడనుంది.

# కేరళలో దుమ్ము దులిపేస్తున్న మమ్ముట్టి సినిమా

మమ్ముట్టి..మలయాళంలో మెగాస్టార్. అయినా సరే ఇప్పటికీ విభిన్నమైన కథలతో సరికొత్త సినిమాలతో ఎప్పటికప్పుడు ప్రేక్షకుల్ని ఎంటర్టైన్ చేయాలని ప్రయత్నిస్తున్నారు. సక్సెస్ అవుతున్నారు. అప్పుడప్పుడు తెలుగులోనూ 'యాత్ర', ఏజెంట్ వంటి సినిమాల్లో మెరుస్తూ తెలుగు ప్రేక్షకుల్ని సైతం అలరిస్తున్న మమ్ముట్టి తాజాగా ఓ క్రైమ్ థ్రిల్లర్తో ప్రేక్షకుల ముందుకొచ్చారు. కేరళలో జరిగిన యదార్థ సంఘటనల ఆధారంగా రూపొందిన సినిమా 'కన్నూర్ స్క్వాడ్'. మమ్ముట్టి నటించి ఈ మూవీని నిర్మించారు. రాబీ వర్గీస్ రాజ్ దర్శకత్వం వహించిన ఈ సినిమాని రియల్ లైఫ్ క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్గా తెరకెక్కించారు. సెప్టెంబర్ 28న విడుదలైన ఈ సినిమా అక్కడ సంచలన విజయాన్ని సొంతం చేసుకుని మమ్ముట్టి కెరీర్లో మరో బ్లాక్ బస్టర్ హిట్గా నిలిచింది. నిజ జీవిత సంఘటనల స్ఫూర్తితో




రూపొందిన ఈ సినిమా రన్ టైమ్ 160 నిమిషాలు. సుదీర్ఘ రన్ టైమ్ ఉన్నప్పటికీ ఏ విషయంలోనూ ప్రేక్షకులని నిరుత్సాహపరచదు. ఆద్యంతం ఆసక్తికరమైన కథ, కథనాలతో సాగుతూ క్రైమ్ ఇన్వేస్టిగేటివ్ థ్రిల్లర్లలో అత్యంత ప్రజాదారణ పొందుతూ బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీని సృష్టిస్తోంది. సెకండ్ హాఫ్లో రెగ్యులర్ హీరోయిజానికి పూర్తి భిన్నంగా మమ్ముట్టి పాత్రని చూపించిన తీరు ప్రేక్షకులకు ఓ ఫ్రెష్ సినిమాని చూస్తున్న ఫీల్ని కలిగిస్తుంది. రెగ్యులర్ హీరోయిజం, హై రేంజ్ బిల్డప్ షాట్లు, రొమాంటిక్ సీన్లు వంటివి ఏవీ లేకుండా సినిమాటిక్ ఫార్మాట్కి పూర్తి భిన్నంగా ఈ సినిమాని రూపొందించారు. అదే ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. డైరెక్టర్ సినిమాలో చెప్పుకోదగ్గ లోపాలున్నా అవన్నీ కథ, కథనాల ముందు తేలిపోయాయి. ఇక 72 ఏళ్ల వయసులో ఇన్వేస్టిగేటివ్ ఆఫీసర్గా మార్టిన్ జార్జ్ పాత్రలో మమ్ముట్టి కనబరిచిన అభినయం అద్భుతం అనిపించక మానదు. ఇక నిర్మాణం పరంగా ఈ సినిమాని తక్కువ బడ్జెట్లో చేసినా ఓ బెంచ్ మార్క్ని సెట్ చేశారు. దర్శకుడు రాబీ వర్గీస్ రాజ్కిది తొలి సినిమానే అయినా ఎక్కడా తడబాటు కనిపించలేదు. చాలా చక్కగా సినిమాని ఓ అనుభవం ఉన్న దర్శకుడిలా తెరకెక్కించాడు. సెప్టెంబర్ 28న విడుదలైన ఈ సినిమా అనూహ్యంగా వరల్డ్ వైడ్గా రూ.75 కోట్ల మేర వసూళ్లని రాబట్టి ట్రేడ్ వర్గాలని షాక్కు గురి చేస్తోంది.

# దీని అర్థం సమంత ఆరోగ్యం మెరుగుపడుతోందనేనా?

దక్షిణాది టాప్ సినీ హీరోయిన్లలో ఒకరైన సమంత మయోసైటిస్ అనే అరుదైన వ్యాధితో బాధపడుతున్న సంగతి తెలిసిందే. దీని కారణంగా ఆమె సినిమాలకు ఏడాది పాటు బ్రేక్ ఇచ్చింది. కొత్త సినిమాలను ఒప్పుకోలేదు. ఇదే సమయంలో ఇతర సినిమాల కోసం తీసుకున్న అడ్వాన్సులను కూడా వెనక్కి ఇచ్చేసింది. ప్రస్తుతం తన వ్యాధికి సమంత అమెరికాలో చికిత్స తీసుకుంటోంది.



సమంత ఆరోగ్యం గురించి రకరకాల వదంతులు వస్తున్నాయి. ఇటీవల కొంత కోలుకున్న సమంత అనారోగ్యం మళ్లీ తిరగబెట్టిందని కొందరు ప్రచారం చేస్తున్నారు. మరోవైపు త్వరగా కోలుకోవడం కోసం సమంత తాను తీసుకునే ఆహారంలో కూడా మార్పులు చేసుకుందట. డాక్టర్ల సలహా మేరకు తనకు ఇష్టమైన కొన్ని ఆహారపదార్థాలకు దూరంగా ఉంటోందట. బంగాళాదుంప, నట్స్, గుడ్లు, పాలు వంటి పదార్థాలను తీసుకోవడం లేదట. తనకు ఇష్టమైన బ్రెడ్, బటర్, జామ్లను కూడా సమంత దూరంగా పెట్టింది. అయితే ఇప్పుడు వాటిని మళ్లీ తీసుకుంటోందట. ఈ విషయాన్ని ఆమే స్వయంగా ఇన్స్టా ద్వారా వెల్లడించింది. దీంతో, సమంత కోలుకుంటున్నట్టే ఉందని ఆమె అభిమానులు సంతోషాన్ని వ్యక్యం చేస్తున్నారు.

# స్వలింగ వివాహాలపై మంచు లక్ష్మి సంచలన వ్యాఖ్యలు

స్వలింగ వివాహాలకు చట్టబద్ధత కల్పించలేమన్న సుప్రీంకోర్టు

సుప్రీంకోర్టు నిర్ణయంతో తన గుండె పగిలిపోయిందన్న మంచు లక్ష్మి

మన దేశానికి ఇది అవమానకరమని వ్యాఖ్య

స్వలింగ సంపర్కుల వివాహాలకు చట్టబద్ధత కల్పించలేమని సుప్రీంకోర్టు ఇటీవల కీలక తీర్పును వెలువరించిన సంగతి తెలిసిందే. మరోవైపు సుప్రీంకోర్టు తీర్పు పట్ల పలువురు సినీ సెలబ్రిటీలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ఇదే అంశంపై టాలీవుడ్ నటి మంచు లక్ష్మి మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేసింది. సుప్రీంకోర్టు తీసుకున్న నిర్ణయంతో తన గుండె పగిలిపోయిందని ఆమె చెప్పింది. స్వలింగ వివాహాలకు చట్టబద్ధత కల్పించలేమని సుప్రీంకోర్టు చెప్పడం తనకు తీవ్ర నిరాశను కలిగించిందని తెలిపింది. మిగిలిన ప్రపంచానికి ప్రేమ గురించి బోధించిన మన దేశానికి ఇది నిజంగా అవమానమని చెప్పింది. ఇతర దేశాల్లో ఉన్న స్వలింగ సంపర్కులు స్వేచ్ఛగా జీవితాన్ని గడుపుతున్నారని... మన దేశంలో వీరి వివాహాలను అంగీకరించలేమా? అని ప్రశ్నించారు.



సూర్య చిత్ర

శుక్రవారం 20 అక్టోబర్ 2023

# ఖాన్ వర్సెస్ ఖాన్... సుహానా రెండో సినిమా?

పఠాన్-జవాన్ చిత్రాల ఘనవిజయాన్ని ఆస్వాధించిన షారుఖ్ ఖాన్ మోస్ట్ అవైటెడ్ 'డుంకీ'తో హ్యాట్రిక్ హిట్ కొట్టాలని ఆసక్తిగా వేచి చూస్తున్నాడు. రాజ్కుమార్ హిరాణీ తెరకెక్కించిన ఈ సినిమా ష్యూర్ షాట్ హిట్ కొడుతుందని ఆశిస్తున్నాడు. ఈ ప్రాజెక్ట్ పై అంతకంతకు ఉత్కంఠ పెరుగుతుండగా తదుపరి సినిమా గురించి ఊహాగానాలు వైరల్ సాగుతున్నాయి. షారుఖ్ ఖాన్ తదుపరి చిత్రానికి ప్రఖ్యాత సుజోయ్ ఘోష్ దర్శకత్వం వహిస్తాడని, ఈ చిత్రంలో ఖాన్ డాటర్ సుహానా ఖాన్ కూడా నటిస్తుందని తెలుస్తోంది. ఇది కూడా మునుపటి లానే భారీ యాక్షన్ థ్రిల్లర్ కథాంశంతో తెరకెక్కనుంది. చిత్రీకరణ నవంబర్ 2024లో ప్రారంభం కానుంది. ఇంకా పేరు పెట్టని ఈ సినిమాని శరవేగంగా పూర్తి చేయాలని కూడా ఖాన్ నిశ్చయించుకున్నాడని సమాచారం. మార్చి 2023 నాటికి తన సన్నిహిత మిత్రుడు సల్మాన్ ఖాన్తో కలిసి 'టైగర్ వర్సెస్ పఠాన్' అనే మరో భారీ యాక్షన్ సినిమాని ప్రారంభించడానికి ముందు సుజోయ్తో సినిమాని ముగించేయాలన్న అతడి ప్రాధాన్యత ఆసక్తిని కలిగిస్తోంది. మమ్ముట్టి సినిమా సుజోయ్ ఘోష్ చిత్రం సుహానా ఖాన్ బిగ్ స్క్రీన్పై అరంగేట్రం చేసే ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్. ఈ చిత్రాన్ని దేశ విదేశాల్లో చిత్రీకరిస్తారని తెలిసింది. ఆరు నెలల పాటు దీనిపై పని చేస్తారు. యాక్షన్ జానర్లో నైపుణ్యం సాధించిన సిద్ధార్థ్ ఆనంద్తో కలిసి సుజోయ్ ఘోష్ చిత్రాన్ని నిర్మించబోతున్నారు. -సుహానా ఖాన్ కాంబినేషన్ చిత్రం కోసం ఇప్పటికే అభిమానులు చాలా కాలంగా నిరీక్షిస్తున్నారు. 2024 చివరిలో ఈ చిత్రం పెద్ద స్క్రీన్ లలో కి వస్తుంది. ఖాన్ అభిమానులు ఆడ్రినలిన్ పవర్ ప్యాక్డ్ సినిమాటిక్ అడ్వెంచర్ కోసం అంతవరకూ థ్రిల్లింగ్ గా ఎదురుచూడవచ్చు. వరుసగా 1000 కోట్ల క్లబ్బు? కింగ్ ఖాన్ షారూఖ్ ఇప్పటికే వరుసగా రెండు 1000 కోట్ల క్లబ్ చిత్రాల్లో నటించాడు.



ఇవన్నీ పాన్ ఇండియా స్థాయిలో బాగానే ఆడాయి. తదుపరి డుంకీతో మరో 1000 కోట్ల క్లబ్ ని తన ఖాతాలో వేసుకోవాలని ఖాన్ ఉవ్విళ్లూరుతున్నాడు. అలాగే సుజోయ్ తో సినిమా, తదుపరి పఠాన్ డైరెక్టర్ సిద్ధార్థ్ ఆనంద్ తో సినిమాలు కూడా 1000 కోట్ల క్లబ్లో చేరడం ఖాయమని అభిమానుల్లో అంచనాలున్నాయి. మునుముందు పరిణామాలు ఎలా మారతాయో.. అసలేం జరుగుతుందో వేచి చూడాలి.

# కరిష్మా వెలుగు జిలుగులు



కర్ష్మా తన్నా బాలీవుడ్ లో ఇప్పుడిప్పుడే ఫేమస్ అవుతుంది. వచ్చిన ఏ అవకాశాన్ని విడిచిపెట్టడం లేదు. ఇప్పటికే ఐదారు సినిమాలు చేసింది. అమ్మడి కెరీర్ ఇప్పుడిప్పుడే మెరుగు పడుతుంది. కెరీర్ ప్రారంభించి ఏళ్లు గుడుస్తున్నా ఐడెంటిటీ కోసం చేయని ప్రయత్నం లేదు. చివరిగా అన్నింటిని తన కంట్రోల్ లోకి తీసుకుంటుంది. ఇక ఛాన్స్ దొరికనప్పుడల్లా ఇన్ స్టాని పైతం ఎప్పటికప్పుడు షేక్ చేస్తుంది. టెంప్టింగ్ ఫోటో షూట్లతో యువత హృాఎదయాల్లో అగ్గి రాజేస్తుంది. – చీరలో నిహారిక స్టన్నింగ్! తాజాగా అమ్మడి న్యూ ఫోటో షూట్ నెట్టింట వైరల్ గామారింది. ఇదిగో ఇక్కడిలా లెహంగా దుస్తుల్లో అందంగా ముస్తాబైంది. మల్టీకలర్ డిజైన్ లో అమ్మడు మిరుమిట్లు గొలుపుతుంది. ఇక్కడ ప్రత్యేకంగా కర్ష్మా ఎంపిక చేసుకున్న యాక్సరసీన్ హైలైట్ అవుతున్నాయి. చెవులకు భారీ బుట్టలు ధరించి ముఖాన్ని మరింత అందంగా మార్చేసింది. బుట్టల డిజైన్ బాగుంది. చేతికి ఎంపిక చేసుకున్న మ్యాచింగ్ రింగ్ డిజైన్ ప్రతీది అమ్మడిన స్పెషల్ గా ఫోకస్ గా చేస్తున్నాయి. నేలపై కూర్చుని వివిధ భంగమలో కెమారాకి ఫోజులిచ్చింది.ప్రస్తుతం ఈ ఫోటో ఇన్ స్టాలో వైరల్ గా మారింది. – కేరళలో దుమ్ము దులిపేస్తున్న మమ్ముట్టి సినిమా ఇక కర్ష్మాతన్నా సినిమాల విషయానికి వస్తే 'ఫ్రెండ్స్ ఫర్ ఎవ్వెర్' చిత్రంతో బాలీవుడ్ లో లాంచ్ అయిం ది. ఆ తర్వాత ఆరేళ్లు గ్యాప్ తీసుకుంది. అటుపై కన్నడ చిత్ర పరిశ్రమలో ఎంట్రీ ఇచ్చింది. ఇలా రెండు పరిశ్రమల్లోనూ ఎంట్రీ ఇచ్చినా బ్యూటీని ఎంకరేజ్ చేసే వాళ్లే కరువయ్యారు. మరో రెండేళ్లు విశ్రాంతి తీసు కుని 'గ్రాండ్ మస్తీ' చిత్రంతో బాలీవుడ్ లో మళ్లీ కంబ్యాక్ అయింది. ఆ తర్వాత ఒకటి రెండు సినిమాలు చేసింది. కానీ అవేవి ఐడెంటిటీని తీసుకురాలేదు. ఈ సమయంలో రాజ్ కుమార్ హిరాణీ తెరకెక్కించిన 'సంజు' లో అవకాశం అందుకుంది. ఈ సినిమాతో ఉత్తరాదిన బాగానే ఫేమస్ అయింది. ఆ వెంటనే అవకాశాలు క్యూ కట్టాయి. ప్రస్తుతం కెరీర్ పరంగా హ్యాపీ. అయితే నటిగా కన్నా కర్ష్మా యాంకర్ గా..హోస్ట్ గా ఉత్తరాదిన ఫేమస్ అయింది. వెండి తెర అవకాశాలు కన్నా బుల్లి తెరపై నిత్యం బిజీగానే ఉంటుంది. పలు వెబ్ సిరీస్ ల్లోనూ నటించింది.

# హాలీవుడ్ మూవీ నుంచి సందీప్ కాపీ కొట్టేశాడు?



హాలీవుడ్ మూవీ నుంచి సందీప్ కాపీ కొట్టేశాడా? తెలుగులో 'అర్జున్ రెడ్డి' మూవీని సినిమాటిక్ బౌండరీస్కు అవేగా తెరకెక్కించి మేకర్స్ని ఆశ్చర్యపరచడమే కాకుండా స్టార్స్ని కూడా డైలమాలో పడేసిన దర్శకుడు సందీప్ రెడ్డి వంగ. ఇదే మూవీని హిందీలో 'కబీర్ సింగ్' పేరుతో రీమేక్ చేసి అక్కడ కూడా ఇదే తరహాలో సంచలనం సృాఎష్టించాడు. ప్రస్తుతం కణ్బీర్ కపూర్ హీరోగా సందీప్ రెడ్డి వంగ రూపొందించిన గ్యాంగ్ స్టర్ యాక్షన్ డ్రామా 'యానిమల్'. నేషనల్ క్రష్ ర్ష్మిక మందన్న హీరోయిన్గా నటించిన ఈ మూవీని డిసెంబర్ 1న భారీ స్థాయిలో రిలీజ్ చేస్తున్నారు. సినిమా రిలీజ్కు సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో మేకర్స్ ప్రమోషన్ని ప్రారంభించారు. ఇప్పటికే టీజర్తో సినిమా ఏ స్థాయిలో ఉండనుందన్న విషయాన్ని స్పష్టం చేసిన టీమ్ తాజాగా ఫస్ట్ సింగిల్గా 'అమ్మాయి...' అంటూ సాగే రొమాంటిక్ సాంగ్ని విడుదల చేసిన 'అర్జున్రెడ్డి'కి మించి ఇందులో రొమాంటిక్ సన్నివేశాలు ఉంటాయని స్పష్టం చేసింది. తాజగా విడుదల చేసిన లిరికల్ వీడియోలో రణ్ బీర్ కపూర్, ర్ష్మిక మందన్న మధ్యలో లిప్ లాక్ సీన్లు వరుసగా ఉండటంతో 'యానిమల్' అర్జున్ రెడ్డి'కి బాప్ల ఉంటందనే కామెంట్లు మొదలయ్యాయి. మమ్ముట్టి సినిమా ఈ సినిమాకు ప్రీతమ్, విశాల్ మిశ్రా, హర్షవర్ధన్ రామేశ్వర్ వంటి తదితర తొమ్మిది మంది సంగీత దర్శకులు పని చేశారు. పాటల కోసం వీరు పని చేస్తే కేవలం నేపథ్య సంగీతానికి 'అర్జున్ రెడ్డి' ఫేమ్ హర్షవర్ధన్ రామేశ్వర్ పని చేశారు. అనిల్ కపూర్, బాబీ డియోల్, వెటకరన్ యాక్టర్స్ శక్తి కపూర్, సురేష్ ఓబెరాయ్ కీలక పాత్రల్లో నటించారు. డిసెంబర్ 1న హిందీతో పాటు ఐదు భాషల్లో రిలీజ్ కానున్న ఈ సినిమాలోని ఓ సీన్ హాలీవుడ్ మూవీకి కాపీ అని ప్రచారం జరుగుతోంది. 'అర్జున్రెడ్డి' సినిమాలో కీలక బిజిఎమ్లని టాప్ హాలీవుడ్ మూవీస్ నుంచి లేపేసిన సందీప్ రెడ్డి వంగ 'యానిమల్' కోసం మాత్రం 'అమ్మాయి' సాంగ్లోని లిప్ లాక్ సన్నివేశాలని ఏకంగా పాపులర్ హాలీవుడ్ మూవీ 'ఫఫ్టీ షేడ్స్ ఆఫ్ గ్రే'లోని హెలికాప్టర్ సీన్లని కాపీ చేశారనే కామెంట్లు వినిపిస్తున్నాయి. 2015లో విడుదలైన ఈ సినిమా వరల్డ్ వైడ్గా బ్లాక్ బస్టర్ అనిపించుకున్న విషయం తెలిసిందే.

## సుప్రీంకోర్టు తీర్పు నిరాశ కలిగించింది



బాలీవుడ్ నటి సెలీనా జైట్లీ స్వలింగ వివాహాలపై సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు పట్ల నిరాశను వ్యక్తం చేసింది. స్వలింగ వివాహాలకు చట్టబద్ధత కల్పించేందుకు సుప్రీం కోర్టు నిరాకరించడం తెలిసిందే. దీనిపై నిర్ణయాన్ని పార్లమెంటు అభీష్టానికే విడిచి పెట్టింది. అయితే, సుప్రీంకోర్టు తీర్పును సెలీనా ఖండించింది. వివాహంపై తీర్పు నిజంగా నిరాశను కలిగిం చింది. ఎల్ జీబీటీ కమ్యూనిటీ భిన్నమైన హక్కులను ఏమీ కోరడం లేదు. ప్రతీ ఒక్క భారత పౌరుడికి ఉన్న హక్కులనే వారు కూడా కోరుతున్నారు. గత 20 ఏళ్ల నుంచి ఎల్ జీబీటీ కార్యకర్తగా ఉన్న నేను ఇది చెప్పదలుచుకున్నాను. వివాహం చేసుకోవడం, కుటుంబాన్ని కలిగి ఉండడం అన్నది మనిషికి ఉండాల్సిన చాలా ముఖ్యమైన హక్కు. దీనిపై పార్లమెంట్ అయినా ప్రత్యేక వివాహ చట్టం తీసుకొస్తుందని, లింగ సమానత్వం కల్పిస్తుందని ఆశిస్తున్నాను అని సెలీనా జైట్లీ తెలిపారు. విరుద్ధ జంటలకు కల్పించే ప్రయోజనాలు, హక్కులను పరిశీలించేందుకు కట్టుబడి ఉన్నామంటూ సుప్రీంకోర్టు స్టేట్ మెంట్ ను రికార్డు చేయడాన్ని సానుకూలంగా సెలీనా పేర్కొన్నారు. బదానీ సినిమాలో లెస్బియన్ పాత్ర పోషించిన భూమి పెడ్నేకర్ సైతం ఇన్ స్టా గ్రామ్ లో స్పందించింది. స్వలింగ వివాహాలకు ఆమె ఎప్పటి నుంచో మద్దతు పలుకుతోంది. సుప్రీంకోర్టు తీర్పు అంశాలను ఇన్ స్టా గ్రామ్ లో పోస్ట్ చేసి తన అసంతృాఎప్తిని వ్యక్తం చేసింది.













కిస్మత్



ఫొటోలు: హర్షవర్ధన్

www.suryaa.com cinema@suryaa.com

సినిమా ప్రత్యేక అనుబంధం

సూర్య చిత్ర

ENTERTAINMENT UNLIMITED



కియారా అద్వాని



